## ఈ వారం కథ

# నగుమోము కనలేని......

— చిగురుపాటి స్ఫూర్తి

ఆరోజు తోటి ఉపాధ్యాయుడు రంగనాధంగారు తన కూతురి పెళ్ళికాహ్వానించడంతో సీతాపతిగారు పెళ్ళికెళ్ళారు. ఒక పక్క పెళ్ళి జరిగిపోతూ వుంది. పెళ్ళికి సన్నాయి వాయిస్తున్నతను ఎవరోగాని అతని విద్వత్తు సీతాపతిగార్కి చాలా గొప్పగా అనిపించింది. పెళ్ళిచూడటం మర్చిపోయి మరీ తన్మయంగా వింటున్నారు. వింటున్నకొద్దీ ఆయనలో ఆశ్చర్యమూ, సంభ్రమమూ చోటుచేసుకోసాగాయి. చూడటానికి అనామకుడిగా వున్నతనిలో ఇంత విద్వత్తు ఉందానిపించిందాయనికి. సీతాపతిగారు టీచరుగా ఆ ఊరికి ఈమధ్యనే బదిలీ అయివచ్చారు. ఒక్కడే కొడుకు ఆయనకి. దూరంగా పట్నంలో ఉద్యోగం. ఇక్కడ వుండేది భార్యాభర్తా ఇద్దరే!

ఆ తర్వాత రంగనాధంగారి దగ్గర నాదస్వరం వాయించినతను ఎవరని వాకబు చేశారు సీతాపతిగారు.

"అతని పేరు కృష్ణస్వామి. పాతికేళ్ళ క్రితం ఈ ఊరొచ్చి ఇక్కడ స్థిరపడిపోయాడు. ఏం చదుకున్నాడో ఏమో తెలియదుకాని మనిషి మాటలు మాత్రం సంస్కారంగా వుంటాయి. ఎక్కువగా ఎవరితోనూ మాట్లాడడు. మనిషి మూడీగా ఉంటాడు. డబ్బు తీసుకుని నాదస్వరం వాయిస్తాడు. అలాగని పిలిచిన ప్రతిచోటికీ వెళ్ళడు. అతనికిష్టముండే వెళతాడు. వెళ్ళిన ప్రతిచోటా నాదస్వరం వాయించడు. అతనికి వాయించాలనే మూడ్ వుంటే మాత్రం అద్భుతంగా వాయిస్తాడు. డబ్బు విషయంలో మనిషి నిక్కచ్చిగా ఉంటాడు" అని చెప్పారు రంగనాధంగారు.

ఆ తరువాత ఆరునెలలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఈ మధ్యకాలంలో ఆ ఊళ్ళో రెండు పెళ్ళిళ్ళకి సీతాపతిగారు వెళ్ళారు. వెళ్ళిన ప్రతిసారీ కృష్ణస్వామి కోసం చూసారు. అతను రాలేదు.

** ** **

వరండాలో వాలుకుర్చీలో కూర్చుని వీధిలోకి చూస్తున్నారు సీతాపతిగారు. లోగిళ్ళల్లో అందంగా రంగవ

భార్యని పిలిచి — "నీకు చెప్పానే నాదస్వరం కృష్ణస్వామి అని ఇతనే" అంటూ ఎవరో ఆప్తమిత్రుడ్ని పరిచయం చేసినట్టు పరిచయం చేశాడు.

ముందువాలో ఓ ప్రక్కన కూర్చుని శృతి చేసుకుని భూపాలరాగం వాయించడం ప్రారంభించాడు.

సీతాపతిగారు అతని నాదాన్ని అబ్బురంగా వినసాగారు. ఎంతో సాధన చేస్తే తప్ప అంత మనోరంజకంగా వాయించలేరనుకొన్నాడు. ఆయన ఆ నాదంలో లీనమై కృష్ణస్వామి ముగించింది కూడా గమనించలేదు.

"ఏమండీ" అనే పిలుపుతో ఆయన లోకంలోకి వచ్చారు.

"ఎంతో గొప్పగా వాయించావు" అంటూ కృష్ణస్వామి వైపు తిరిగిన ఆయన కృష్ణస్వామి నాదస్వరాన్ని సర్దుకుని లేచి నుంచోవటంతో "అదేమిటి కృష్ణస్వామి. అప్పుడే సర్దుకున్నావు" అన్నారు ఆశ్చర్యంగా.

"నేను ఇంకా చాలా చోట్లకి వెళ్ళాలి. మీకుతోచింది ఇచ్చి పంపండి" అన్నాడు.

వెళ్ళబోయారు. ఆయన గొంతులో కోరిన కీర్తన వినలేకపోయానన్న నిస్పృహ స్పష్టంగా వినిపించింది.

సీతాపతిగారి భార్యకి భర్త ఎంత బాధపడుతున్నారో అర్థమైంది. ఆయనకు సంగీతమంటే ఎంత అభిమానమో ఆమెకి తెలుసు. అందుకే ఆమె వెంటనే —

"కృష్ణస్వామీ నీకు యాభైరూపాయలు నేనిస్తాను వాయించు" అన్నారు.

లోపలికి వెళుతున్న సీతాపతిగారు ఆమె మాటలు విని వెనుతిరిగి —

"వద్దు విశాలాక్షీ. అయినా నీదగ్గరంత డబ్బు ఎక్కడిది" అన్నారు ఆశ్చర్యంగా.

"మీరు పండగకి చీర కొనుక్కోమని ఇచ్చిన డబ్బు వుంది"

"అది చీరకొనుక్కోమని. నీకోసం ఇచ్చానుకదా!" అన్నారాయన.

పట్టుకొని వాయిస్తున్న కృష్ణస్వామి కళాకారుడయ్యాడు. గీతం సాగుతూవుంటే తానే ఆ నాదస్వరం అయిపోయాడు. స్వరంలోని శబ్దమూ అతనే! శబ్దంలో ఆర్తీ అతనే! భావం మనిషిని ఆవహించి నిలువెల్లా కదిలించి... కరిగించి... కంటివెంట ఆనంద విషాద మాధుర్యం వర్షించి... శబ్దం నిశ్శబ్దమై ఒక్క క్షణం కాలం కూడా ఆగినట్లయింది.

'దెబ్బయి కోట్ల రామనామం చేసినా కనిపించని స్వామిని చివరిగా వేడుకున్నట్టు

ముగించాడు. ఆర్ద్రతతో నిండిన ఆ నాదస్వరాలాపన — ఆ ఆర్తినా గుండెల్ని — విశాలాక్షి మనస్సుని తాకి ఎప్పుడు చెమ్మగిల్లాయో కనులు... తేరుకునేసరికి కృష్ణస్వామి నమస్కరిస్తూ వెళ్ళిపోతున్నాడు.

"కృష్ణస్వామీ... డబ్బు..." అంటూ పిలిచారు.

"వద్దు బాబుగారు"

"వద్దా...!" అన్నారు ఆశ్చర్యంగా.

"నేను నా పొట్టకూటికోసం నాదస్వరం వాయిస్తాను. వాయించిన ప్రతిసారీ నాకు ఆనందం కలగదు. ఎప్పుడో అరుదుగా అలా ఆనందం కలుగుతుంది. అలా చాలారోజుల తర్వాత ఇవ్వాళ పొందాను.

17/2/91

